

చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

కాలనీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): బస్తీలు, కాలనీలు, రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందికి జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయం, శ్రీరామ్‌నగర్ కాలనీల్లో శనివారం జీహెచ్ఎంసీ అందజేసిన చెత్త సేకరణ రిక్షాలు, వీల్ బ్యారెల్స్‌ను శానిటేషన్ సిబ్బందికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ పరిసరాలను మరింతగా పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్తసేకరణ రిక్షాలు దోహదపడతాయని, చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందికి ఆయన సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, జవాన్ శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఏలు రవీందర్, హమీద్, సత్యనారాయణ, బీజేపీ నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, హరీశ్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

మన్సూరాబాద్ : తరచూ డ్రైనేజీ సమస్యతో డివిజన్ పరిధిలోని పలుకాలనీలు, బస్తీలు, రోడ్లు మురికికూపంగా మారుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ను కోరారు. ఈ మేరకు శనివారం ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్‌బీ డైరెక్టర్ కె.అశోక్‌రెడ్డిని ఆయన కలిసి నెలకొన్న సమస్య ను వివరించారు. సమస్యపై స్పందించిన అధికారి అక్టోబర్ 2వ తేదీ నుంచి సమస్యాత్మక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎల్బీనగర్ సెక్షన్ జీఎం శ్రీనివా స్‌రెడ్డికి ఆదేశాలు జారీచేసి అందుకు సంబంధించిన నిధులను కేటాయించారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం : కాలనీల్లో అభివృద్ధి పనులను నాణ్యతా లోపాలు లేకుండా చేపట్టాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్-1 పార్కులో రూ.21 లక్షలతో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ క్రీడా ప్రాంగణం పనులకు శనివారం కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధన్‌రాజ్, ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, కోశాధికారి రాములు, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

బాటసింగారం పాత హైవే రోడ్డును విస్తరించండి

అబ్దుల్లాపూర్‌మెట్ : బాటసింగారం గ్రామంలో నుంచి ఉన్న పాత హైవేరోడ్డు విస్తరణకు కృషి చేయాలని గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు యెర్రవెల్లి మారుతిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం పలువురు రాష్ట్ర రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. విజయవాడ జాతీయ రహదారి శివాజీచౌక్ నుంచి బాటసింగారం మీదుగా కొత్తగూడెం చౌరస్తా వరకు ఉన్న పాత రోడ్డును విస్తరించాలని కోరారు. సింగిల్ రోడ్డు కావడంతో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వాహనాల రద్దీ పెరిగిందని రోడ్డు విస్తరణ చేపట్టి డివైడర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.



ఎక్స్‌పోలో విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలు

ప్రభుత్వ పాఠశాలలో టాలెంట్ ఎక్స్‌పో

అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం టాలెంట్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ నమూనాలను తయారు చేసి ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఎంఈఓ జగదీశ్వర్, హెచ్ఎం సంతోషతో కలిసి విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకించారు. అనంతరం వారిని అభినందించారు. కార్యక్రమంలో సీఎన్ఓ రమేష్, ఆంజనేయులు, రమ్య, పుష్ప, పార్వతి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

వనస్థలిపురం, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జీవన్‌సాయి ఆస్పత్రి ఎండీ డాక్టర్ రామ్‌దాస్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వనస్థలిపురంలోని జీవన్‌సాయి ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని కోరుతూ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది శనివారం పనామా చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రామ్‌దాస్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా బీపీ పరీక్షలు చేయించుకుని బీపీ 120 బై 80 దాటకుండా చూసుకోవాలన్నారు. తక్కువ మోతాదులో మాంసహారం, తాజ పండ్లు, కూరగాయలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తు, వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ : ఏసీపీ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ కాశీరెడ్డి, ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి

వనస్థలిపురం, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బృందావన్ కాలనీవాసులు రూ.2 లక్షల 50వేల సొంత నిధులతో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డితో కలిసి ఏసీపీ శనివారం రాత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాలనీవాసులు సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి.శశీకాంత్, కోశాధికారి వేణు, ప్రభాకర్, సందీప్, రఘుమా రెడ్డి, వర్ష, సుష్మిత, మాధవి, శ్రావణి, మాలతి పాల్గొన్నారు.



విజేతలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న డిప్యూటీ డీఈవో నెహ్రూబాబు తదితరులు

విద్యార్థులకు క్రీడల్లో ఆసక్తిని పెంచేందుకే టోర్నమెంట్

చాదర్‌ఘాట్, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు క్రీడల్లో మరింత ఆసక్తిని పెంచేందుకు చార్మినార్ మండలం పరిధిలో 68వ ఇంటర్ స్కూల్ కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఈవో నెహ్రూబాబు తెలిపారు. 68వ ఇంటర్ స్కూల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. కబడ్డీ, ఖోఖో పోటీల్లో బాలికలకు ప్రిన్‌సెస్ దుర్రే షవర్‌లో, బాలురకు బాల్‌శెట్టి ఖేత్ క్రీడామైదానంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండలం-2 డిప్యూటీ ఐవోఎస్ పీవీ నరసరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ టి.రాజేందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ జయంతి వేడుకలను సీపీఐ సరూర్‌నగర్ మండల కార్యవర్గసభ్యుడు జిల్లా కృష్ణ ఆధ్వర్యంలో శనివారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యుడు బాతరాజు నర్సింహ, రాములు, మద్దిలేటి తదితరులు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ సరూర్



హయత్‌నగర్ మండల కేంద్రంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

నగర్ మండల సహాయ కార్యదర్శి రాములుగౌడ్, ఏఐటీయూసీ కార్యదర్శి మద్దిలేటి, ఇద్రిస్‌బాయ్, కరుణాచారి, మహబూబ్, నర్సమ్మ, యాదమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు కానుగుల అరుణ్, తదితర విద్యార్థి నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు రమేష్, శ్వేత, మౌనిక, శృతి, సంధ్య, రాణి, శివ, అక్షయ్, పవన్, రామ్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం హయత్‌నగర్ మండల కేంద్రంలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్‌రెడ్డి తదితర నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అరుణ్‌కుమార్‌గౌడ్, శోభన్, నాయకులు వంశీవర్ధన్‌రెడ్డి, శ్రీదేవి, వెంకట్, వీరన్న, బన్నీ, బాలు, ఉపేందర్, లక్ష్మణ్, వరుణ్, గణేశ్ పాల్గొన్నారు.



భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యుడు నర్సింహ తదితరులు

పెద్దఅంబర్‌పేట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్ : ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాన్ని పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ ఆర్ఎన్ఆర్‌కాలనీలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్‌నాయక్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు, ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు బానోతు వినోద్‌నాయక్, సంజీవ, గణేశ్, నాగరాజు, వీరేష్, శంకర్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

మధుయాష్కీగౌడ్‌కు ఘన స్వాగతం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): విదేశీ పర్యటనను ముగించుకుని శనివారం నగరానికి చేరుకున్న టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఇటీవల ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసేందుకు మధుయాష్కీ గౌడ్ సైతం అమెరికా వెళ్లిన విషయం తెలిసిందే. అక్కడ రాహుల్‌గాంధీతో కలిసి పలు సభలు, సమావేశాల్లో పాల్గొన్న అనంతరం లండన్ వెళ్లిన మధుయాష్కీ సౌత్ ఏషియన్ స్టడీస్ ఆఫ్ లండన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్యానల్ మీట్‌లో కేంద్ర విదేశాంగ మాజీమంత్రి సల్మాన్‌కుర్షిద్, సీడబ్ల్యూసీ సభ్యుడు గురుదీప్ సింగ్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం నేరుగా హైదరాబాద్‌కు చేరుకోగా ఎయిర్‌పోర్ట్ నుంచి భారీ కాన్వాయ్‌తో బంజారాహిల్స్‌లోని తన ఇంటికి చేరుకున్నారు. మధుయాష్కీకి స్వాగతం పలికిన వారిలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు చెలికాని వెంకట్‌యాదవ్, పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ప్రేమ్‌నాథ్‌గౌడ్, దేరంగుల కృష్ణ, మల్లేష్‌గౌడ్, ఈపూరి బద్రీనాథ్, టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ దుర్గారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, నర్సింహయాదవ్, మకుటం సదాశివుడు, లింగాల కిషోర్ గౌడ్, వేణుగోపాల్‌యాదవ్, బుడ్డ సత్యనారాయణ, విద్యారెడ్డి ఉన్నారు.



శంషాబాద్ విమానాశ్రయంలో మధుయాష్కీకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

స్వాగతం పలికిన దుర్గారెడ్డి

చంపాపేట: రాహుల్‌గాంధీతో కలిసి అమెరికా పర్యటన ముగించుకొని శనివారం హైదరాబాద్‌కు చేరుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్‌కు శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ నారాయణ్ దుర్గారెడ్డి ఘన స్వాగతం పలికారు. మధుయాష్కీగౌడ్‌కు ఆయన శాలువా కప్పి బొకే అందజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంతో డబ్బు, సమయం ఆదా

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే డబ్బు, సమయం ఆదా అవుతాయని రంగారెడ్డి జిల్లా కోర్టుల ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ లోక్‌అదాలత్‌ను ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభిరామారావు, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పి. ఇందిర ప్రారంభించారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 33 బెంచిలలో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాదబీమా కేసులు, బ్యాంకు రికవరీ, ప్రీలిటిగేషన్ కేసులు అన్ని కలిపి సుమారు 1,50,000 పై చిలుకు కేసులు పరిష్కరించబడ్డాయి. అలాగే అన్ని కేసులలో కలిపి 11,86,66,443 రూపాయల వరకు నష్టపరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించడం జరిగింది. అలాగే ట్రాఫిక్ కేసులలో రూ. 5,26,39,199 ప్రభుత్వానికి ఇప్పించడం జరిగింది. కార్యక్రమంలో 3వ అదనపు జడ్జి జి. రామలింగం, బార్ అసోసియేషన్ కార్యదర్శి జి. కృష్ణ, న్యాయవాదులు పరమేశ్వర్, లావణ్య, సత్యనారాయణరెడ్డి, మీనాక్షి, రజనీదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

హయత్‌నగర్ కోర్టులో 1637 కేసుల పరిష్కారం

హయత్‌నగర్: హయత్‌నగర్ మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హయత్‌నగర్ కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. 1637 కేసుల్లో కక్షిదారులు రాజీ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా 14వ అడిషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సల్మా ఫాతిమా మాట్లాడుతూ చిన్న విషయాలల్లో కేసులు పెట్టుకుని సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో 7వ అడిషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సాకేత్‌మిత్రా, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి రవీందర్‌సింగ్, వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, హయత్‌నగర్ సీఐ నాగరాజుగౌడ్, అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ అంజిరెడ్డి, వనస్థలిపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏపీపీ లావణ్య, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు భిక్షపతిగౌడ్, న్యాయవాదులు హేమంత్, వేణుగోపాల్, రామ్మోహన్, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గోపీశంకర్‌యాదవ్, ప్రభాకర్‌గౌడ్, కమలాకర్ పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి

తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం

● పరిశుభ్రతపై చర్చ

హయత్‌నగర్, సెప్టెంబర్ 28 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం శనివారం తొర్రూర్‌లోని ప్రభుత్వ ఫంక్షన్‌హాల్‌లో చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధారాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పారిశుద్యం, ఇంటింటి చెత్తసేకరణ, సరైన పద్ధతిలో చెత్త తొలగింపు, తడి, పొడి, చెత్త వేరుచేయడం, బతుకమ్మ పండగ ఏర్పాట్లు, అంగన్‌వాడీల మరమ్మతులు, కొత్త కాలనీలలో మౌలిక సదుపాయాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ హరిత, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, మర్రి మాధవి, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, రేవల్లి హరిత, సంగీత, అనురాధ, కవిత, భాగ్యమ్మ, శివలింగం పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులతో చైర్‌పర్సన్ అనురాధ, కౌన్సిలర్లు, కార్మికులు

పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం

స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ గ్రామంలోని వార్డు ఫంక్షన్ హాల్‌లో పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధారాంరెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్మికులను సన్మానించి స్వచ్ఛత సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విద్యార్థుల చేత అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున పారిశుధ్య కార్మికులు వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రేపు సహకార సంఘం సమావేశం

అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బాటసింగారం రైతుసేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ తెలిపారు. సంఘం ఆవరణలోని గార్డెన్‌లో ఉదయం 11.30గంటలకు 55వ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సంఘ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై పలు సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలి

చంపాపేట, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని ఆయా కాలనీలు, బస్తీలలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు. చంపాపేట డివిజన్‌లోని పద్మానగర్‌కాలనీ, న్యూపద్మానగర్ కాలనీ, ఎంఆర్ఆర్‌కాలనీ, సాయిరాంనగర్‌కాలనీ, బైరామల్‌గూడ ఓల్డ్‌విలేజ్, నిర్మలానగర్ కాలనీలలో శనివారం కార్పొరేటర్ పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, లింగాల దశరథ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, ముత్యాల వీరారెడ్డి, కృష్ణ గౌడ్, రాఘవేందర్‌గౌడ్, విజయ్, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మజీద్‌పూర్ సీలింగ్ సర్టిఫికెట్ రైతులతో తహసీల్దార్ సమావేశం

● సర్టిఫికెట్‌లు పరిశీలించి వివరాల సేకరణ

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలం మజీద్‌పూర్ గ్రామంలోని సీలింగ్ భూముల వివాదంపై రెవెన్యూ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. సీలింగ్ సర్టిఫికెట్‌ల విషయంలో రెండువర్గాల మధ్య కొనసాగుతున్న వివాదంపై ఇబ్రహీంపట్నం ఆర్డీవో ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి ఇరువర్గాలకు చెందిన రైతులకు నోటీసులను అందజేశారు. దీంతో శనివారం ఇరువర్గాల వారు తహసీల్దార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇరువర్గాల రైతులకు చెందిన సీలింగ్ సర్టిఫికెట్‌లను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. విచారణ అనంతరం రెండు వారాల్లో పూర్తి నివేదికను ఆర్డీవోకు అందజేయనున్నట్లు తహసీల్దార్ రైతులకు తెలిపారు. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని సూచించారు. కార్యక్రమంలో మేడిపల్లి వెంకటేష్, నర్సింహగౌడ్, కక్కెర్ల జంగయ్యగౌడ్, శ్రీధర్, నగేష్, శంకర్, రైతులు నారాయణ, శ్రీశైలం, యాదయ్య, బాలయ్య, సాయికుమార్, వీరయ్య, దర్శన్, బాల్‌శెట్టి పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ దిలీప్‌రెడ్డి ప్రారంభించారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమనే విషయాన్ని విద్యార్థులు గుర్తించి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. - చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

సంక్షేమ పథకాలు రైతులకు అందేలా చూడాలి

ఓల్డ్‌మలక్‌పేట, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రైతులకు అందేలా చూడాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ పోరం రాష్ట్ర అధ్యక్షుడు చిలుక నర్సింహారెడ్డి, సెక్రెటరీ ముఖరమ్‌లు వ్యవసాయ కమిటీ ఉద్యోగులకు సూచించారు. శనివారం మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు నర్సింహారెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మార్కెట్ ఉద్యోగుల కార్యవర్గాన్ని శాలువాలు, బొకేలతో సన్మానించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సయ్యద్ అమీద్, రమణ, శ్రవన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ నిర్ణయంపై ఆందోళన

మన్సూరాబాద్, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): ఇకపై గ్రేటర్ పరిధిలోని గోడలపై పెయింటింగ్, వాల్ రైటింగ్స్‌ను నిషేధిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తీసుకున్న నిర్ణయంపై హైదరాబాద్ పెయింటింగ్ ఆర్టిస్ట్ యూనియన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మన్సూరాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ సీనియర్ నాయకుడు నాగార్జునపు రాము మాట్లాడుతూ ఫ్లెక్సీలు, డిజిటల్ మీడియా కారణంగా తమ ఉపాధి రంగం చాలా వరకు దెబ్బతిని అరకొర ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, ఇప్పుడు జీహెచ్ఎంసీ తీసుకున్న నిర్ణయంతో తాము పూర్తిస్థాయిలో ఉపాధి కోల్పోయి ఆర్థికంగా నలిగిపోవాల్సివస్తోందని వాపోయారు. జీహెచ్ఎంసీ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామన్నారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు యాకయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ రమణ, నాయకులు అల్వాల్ రెడ్డి, నాగరాజు, కమల్, పర్వేజ్, కందుకూరు నవీన్ పాల్గొన్నారు.

దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న మోదీ

వనస్థలిపురం, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న గొప్ప నాయకుడు ప్రధాని మోదీ అని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి తెలిపారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకుని సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్న అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్‌రావు, రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, అంజన్‌కుమార్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

సైదాబాద్, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించుకుని నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సి. శ్రీనగేష్ విద్యార్థులకు సూచించారు. శనివారం చంపాపేటలో జరిగిన శాస్త్రీ మహిళా కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సమయపాలన ద్వారా అసాధ్యమైన లక్ష్యాలు సాధించగలమని ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మౌనికారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

రైతుబజార్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

వనస్థలిపురం, సెప్టెంబర్ 28(ఆంధ్రజ్యోతి): రైతుబజార్ వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని రోడ్డును ఆక్రమించుకుని నిర్వహిస్తున్న పూలు, పండ్ల సముదాయాలను మున్సిపల్ అధికారులు ఇటీవల కూల్చివేసిన తరుణంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ వీధి వ్యాపారులు శనివారం కార్పొరేటర్‌ను కలిశారు. వ్యాపార సముదాయాలను కూల్చివేయడంతో తమ కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు తిరిగి మీరు వ్యాపారాలు చేసుకునే విధంగా సంబంధిత అధికారులతో చర్చించి తగు న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం



చాదర్‌ఘాట్ : తన ఇద్దరు పిల్లలను స్కూల్‌లో వదిలిన తన తండ్రి ఇంతవరకు తిరిగి రాలేదంటూ కుమారుడు మలక్‌పేట పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు గ్రామానికి చెందిన చిత్తారపు అగ్గియ్య(51) తనకుమారుడైన చిత్తారపు నాగబాబు ఇంట్లో ఉంటున్నాడు. వృత్తి రీత్యా కార్మికుడు. ఈనెల 26న ఉదయం తన ఇద్దరు పిల్లలను మూసారాంబాగ్‌లోని స్వామి వివేకానంద స్కూల్‌లో వదిలేందుకు వెళ్లాడు. ఇద్దరు పిల్లలను స్కూల్‌లో వదిలిన తర్వాత ఇంతవరకు తిరిగిరాలేదంటూ మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో అతని కుమారుడు చిత్తారపు నాగబాబు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు మలక్‌పేట ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.